# 18 సూర్య

www.suryaa.com

వ వసంతంలోకి ...

## రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్

బుధవారం 16 అక్టోబర్ 2024 | పేజీలు : 8


## తుర్కయంజాల్ మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన అధికారులు



తుర్కయంజాల్, మేజర్ న్యూస్, (అక్టోబర్ 15) : అక్రమ నిర్మాణాలు చేపడితే ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు పదే పదే చెప్పిన కొంతమంది అక్రమార్కులు మాత్రం తమకేమీ పట్టనట్టుగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ స్థలాలను, పార్కు స్థలాలను కబ్జా చేస్తూ అక్రమ నిర్మాణాలను పుట్టగొడుగుల నిర్మిస్తున్నారు. ఈ తరుణంలోనే తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని, బ్రాహ్మణపల్లి 6వ వార్డులో పార్క్ స్థలంలో నిర్మించిన అక్రమ నిర్మాణాలను గుర్తించిన అధికారులు మంగళవారం కూల్చివేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ అక్రమ నిర్మాణాలు చేపట్టే వారు ఎంతటి వారైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ సిబ్బంది, వార్డు ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

# వీఎల్ఎఫ్ స్టేషన్ శంకుస్థాపనలో పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్...

- కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్,సీఎం రేవంత్ రెడ్డిలను సన్మానించిన స్పీకర్ ప్రసాద్ కుమార్
- స్పీకర్ ప్రసాద్ కుమార్‌కు జ్ఞాపికను అందించిన నేవీ అధికారులు



రాజ్ నాథ్ సింగ్‌ను సన్మానిస్తున్న స్పీకర్ ప్రసాద్ కుమార్.



స్పీకర్ ప్రసాద్ కుమార్‌కు జ్ఞాపికను అందజేస్తున్న నేవీ అధికారులు.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్(అక్టోబర్ 15):వికారాబాద్ జిల్లా పూడూర్ మండలం దామగుండంలో నూతనంగా ఏర్పాటు చేసే నేవీ రాడార్ ప్రాజెక్టు పనులకు మంగళవారం కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, రాష్ట్ర అటవీశాఖ మంత్రి కొండా సురేఖ,ఎంపిలు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, డికె అరుణ, శాసనసభ్యులు రాంమోహన్ రెడ్డి, కాలే యాదయ్య,బి.మనోహర్ రెడ్డి, నేవీ ఉన్నతాధికారులు, జిల్లా ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ముందుగా హైదరాబాద్ నుండి రోడ్డు మార్గం ద్వారా దామగుండం శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన ప్రముఖులకు జిల్లా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులతో కలిసి స్పీకర్ ప్రసాద్ కుమార్ స్వాగతం పలికారు. అనంతరం సభలో జిల్లాకు విచ్చేసిన కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిలను స్పీకర్ ప్రసాద్ కుమార్ సభా వేదికపై శాలువాతో సన్మానించారు. ఈసందర్భంగా నేవీ అధికారులు స్పీకర్ ప్రసాద్ కుమార్‌కు మెమొంటో బహుకరించారు.

# 18 ఏళ్లు నిండిన యువత కొత్తగా ఓటరు గుర్తింపు కార్డు నమోదు చేసుకోవాలి

- యువత ఓటరు నమోదు చేసుకునేలా ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకోవాలి : అదనపు కలెక్టర్ డి.విజయేందర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 15): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ప్రజా ప్రతినిధుల సహకారంతో 18 ఏళ్లు నిండిన యువత కొత్తగా ఓటరు గుర్తింపు కార్డు నమోదు చేసుకునేలా రాజకీయ పార్టీల ప్రతినిధులు చొరవ తీసుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశం హాల్ లో డిఆర్ఓ హరిప్రియతో కలిసి అదనపు కలెక్టరు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల ప్రతినిధులతో అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ... జిల్లాలో 18 ఏళ్లు నిండిన యువత శాతం ఎక్కువగా ఉన్నప్పటికి, ఓటరు నమోదు శాతం పెరగడం లేదని అన్నారు. ఇందుకు గాను ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో యువత కొత్తగా ఓటరు గుర్తింపు కార్డు నమోదు చేసుకునేలా చూడాలని ఆయా పార్టీ ప్రతినిధులను కోరారు. జిల్లాలో ఓటరు నమోదు శాతాన్ని పెంచాలన్నారు. భారత ప్రభుత్వ ఎన్నిక కమిషన్ సూచనల మేరకు జిల్లాలో ఓటర్లకు అనుకూలంగా ఉండేలా,1500 మందికి ఒక పోలింగ్ బూతు ప్రకారం జిల్లాలో అదనంగా 38 పోలింగ్ బూతులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో అదనంగా నియోజక వర్గాల వారిగా మేడ్చల్ నందు 21, మల్కాజిగిరిలో 7, కుత్బుల్లాపూర్ లో 10 పోలింగ్ బూతులను ఏర్పాటు చేయడంతో, ప్రస్తుతం జిల్లాలో 2435 పోలింగ్ బూతులు ఉన్నా యన్నారు. ఓటర్లకు సమీపంగా, సౌకర్యవంతంగా ఉండేలా పరిశీలించి ఈబూతులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదనంగా ఏర్పాటు చేసిన పోలింగ్ బూతుల నంబర్ల సవరింపులో కొన్ని బూతుల నంబర్లు మారుతాయని, బూతు పోలింగ్ అధికారులు ఈ మార్పు పై ఓటర్లకు అవగాహన కల్పించాలని అదనపు కలెక్టరు తెలిపారు. ఈ కార్యక్రమంలో కీసర ఆర్డిఓ ఉపేందర్ రెడ్డి, హెచ్- సెక్షన్ సూపరింటెండెంట్ రాజేశ్వర్ రెడ్డి, పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల అందజేత



మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 15): మాడ్గుల మండలం కలకొండ గ్రామానికి చెందిన పలువురు బాధిత కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరుచేసిన వైద్యఖర్చుల చెక్కులను మంగళవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పంపిణీ చేసినట్లు కలకొండ తాజా మాజీ సర్పంచ్, మండల కాంగ్రెస్ కిసాన్‌సెల్ అధ్యక్షులు గొర్రె రవీందర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు హైద్రాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గొర్రె ఓంప్రకాష్‌రెడ్డి, కాంగ్రెస్ కిసాన్‌సెల్ మండల ఉపాధ్యక్షులు కనగంటి కొండల్‌రెడ్డి, అందుగుల సింగిల్‌విండో డైరెక్టర్ కొప్పుల జగన్‌గౌడ్, బ్రాహ్మణపల్లి కాంగ్రెస్ నాయకులు జెల్ల రమేష్‌గౌడ్ తదితరులతో కలిసి బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే కసిరెడ్డి సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారని రవీందర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కలకొండకు చెందిన ఎ. పాండు, ఆంజనేయులు, పులి రాము, డి. బాలమణి, కె.నర్సింహ్మా, పి, కాశమ్మలకు అదేవిధంగా ఆశిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన జంగయ్యకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరుచేసిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పంపిణి చేయడం జరిగిందని రవీందర్‌రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ మండలాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

# డాటా కరెక్షన్ కోసం 6.42 లక్షల లంచమట..!



- ఫరూఖ్‌నగర్ రెవెన్యూ కార్యాలయంలో చేతివాటం
- ధరణి సమస్య తీర్చేందుకు లక్షల్లో వసూళ్లు
- డబ్బులిచ్చి ఆరు నెలలైనా తీరని సమస్య
- తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసిన రైతు




షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (అక్టోబరు 15) : ధరణి పుణ్యమా అని రైతులు పడుతున్న బాధలు అంతా ఇంతా కాదు. వంశపారపర్యంగా సంక్రమించిన భూముల వివరాలు తప్పుల తడకగా ధరణిలో నమోదు కావడంతో వాటిని సరిచేసుకునేందుకు రైతులు నానా అవస్థలు పడుతున్నారు. ఇదే అదునుగా భావించిన రెవెన్యూ యంత్రాంగం, అందులో పనిచేసే సిబ్బంది ధరణి సమస్యలు తీర్చుతామంటూ పేద రైతుల నుండి లక్షల రూపాయలను వారి నుండి దండుకుంటున్నారు. ఇందుకు ఫరూఖ్‌నగర్ మండల పరిధిలో వెలుగుచూసిన ఘటనే నిదర్శనంగా చెప్పవచ్చు. ఓ రైతు నుండి తహసీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది ఒకరు లక్షల రూపాయలు వసూలు చేయడంపై సదరు రైతు మంగళవారం తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. ఫరూఖ్‌నగర్ మండలం బూర్గు గ్రామానికి చెందిన కావలి అంజయ్యకు గ్రామ పరిధిలోని సర్వే నెం.575లో 2-17 ఎకరాల భూమి ఉంది. అయితే ధరణి వచ్చినప్పటి నుండి పాసుబుక్కుల్లో భూమి స్వభావానికి సంబంధించి తప్పుగా నమోదైంది. పాస్‌బక్ డాటా కరెక్షన్ కోసం టీఎమ్-33 లో దరఖాస్తు చేసుకున్న కావలి అంజయ్య ఎంతో కాలంగా అధికారుల చుట్టూ తిరుగుతూనే ఉన్నాడు. ఈ క్రమంలోనే ఫరూఖ్‌నగర్ తహసీల్ కార్యాలయంలో బూర్గుల గ్రామానికి చెందిన మాజీ వీఆర్ఏ పోలె నరేందర్ పని చేస్తుండడంతో కావలి అంజయ్య విషయం తెలుసుకొని అతన్ని ఆశ్రయించినట్లు రైతు పేర్కొన్నారు. పాస్‌బుక్ డేటా కరెక్షన్ సరిచేయించి ఇస్తానని రైతును నమ్మించిన అతను రైతు నుండి రూ.6 లక్షల 42 వేల రూపాయలను తీసుకున్నట్లు రైతు ఫిర్యాదులో పేర్కొన్నారు. డబ్బులు తీసుకొని ఆరు నెలలు గడుస్తున్నా సమస్య తీరకపోవడంతో డబ్బులు తిరిగి ఇవ్వాలని సదరు రెవెన్యూ సిబ్బందిని కోరినా.. ఫలితం లేకపోవడంతో రైతు చేసేదేమీ లేక తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు.

### విచారణ చేసి కలెక్టర్‌కు నివేదిక ఇస్తాం : తహసీల్దార్

ఈ విషయమై తహసీల్దార్‌ను వివరణ కోరగా బూర్గుల గ్రామం కావలి అంజయ్య అనే రైతు ఫిర్యాదు చేశారని, అతని ఫిర్యాదుపై విచారణ జరిపి జిల్లా కలెక్టర్‌కు నివేదిక సమర్పిస్తామని ఫరూఖ్‌నగర్ తహసీల్దార్ పార్థసారథి తెలిపారు.

# గ్రామకంతం భూమిని పరిరక్షించాలని ఎంపిడిఓకు ఫిర్యాదు

★సుద్ధపల్లి సర్వే నెంబర్ 67/1 దాత భక్తారావు విరాళంగా ఇచ్చిన స్థలాన్ని గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు ఆక్రమించారంటూ ఎంపిడిఓకు ఫిర్యాదుచేసిన గ్రామస్థులు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 15): మాడ్గుల మండలం సుద్ధపల్లి గ్రామశివారు సర్వే నెంబర్ 67/1లో గల స్థలాన్ని పట్టాదారు అయిన భక్తారావు గ్రామాభివృద్ధికి విరాళంగా అందజేయగా అట్టి స్థలాన్ని తమ గ్రామ మాజీ సర్పంచ్, మాజీ ఎంపిటిసిలు ఆక్రమించి పెన్సింగ్ చేసుకున్నట్లు సుద్ధపల్లి గ్రామస్థులు మంగళవారం ఎంపిడిఓ పద్మావతికి ఫిర్యాదుచేసినట్లు తెలిపారు. ఇట్టి స్థలంలో బడుగు, బలహీనవర్గాల ప్రజలంతా కలిసి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్ర హ ప్రతిష్టాపనకు భూమిపూజ సైతం చేసినట్లు , అయినప్పటికి గ్రామ అవసరాల నిమిత్తం దాత విరాళంగా ఇచ్చిన భూమిని ఆక్రమణ చేసినవారినుండి కాపాడి బాబా సాహెబ్ విగ్రహ ఏర్పాటుకు కేటాయించాలని వారు ఎంపిడిఓను కోరినట్లు వివరించారు. గ్రామస్థుల ఫిర్యాదుపై స్పందించిన ఎంపిడిఓ వెంటనే సమగ్ర విచారణ చేపట్టాలని కోరుతూ మండల పంచాయతి అధికారికి సిఫారస్ చేసినట్లు సుద్ధపల్లి అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, గ్రామస్థులు తెలిపారు. ఎంపిడిఓకు వినతిపత్రం అందజేసినవారిలో మాజీ సర్పంచ్ గ్యార నర్సింహ్మ, మాజీ వైస్ ఎంపిపి రామస్వామి, మాజీ ఉపసర్పంచ్ కొప్పుల శేఖర్‌గౌడ్, నాయకులు డి. శ్రీనివాస్, చంద్రయ్య, యాదయ్య, జి. అంజయ్య, గజ్జె యాదయ్య, ఏర్పుల సాయిలు, ఏర్పుల యాదయ్య, గ్యార అనిల్, ఎన్. కిరణ్, ఏర్పుల దినేష్, పందుల రాముడు, కొప్పుల సైదయ్య, కొప్పుల శ్రీరాములు, పందుల కుమార్, గ్యార అంజయ్య, గ్యార రాజేష్, ఏతం శేఖర్ తదితరులున్నట్లు తెలిపారు.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడిస్తాం

## ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (అక్టోబరు 15) : రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌లను వెంటనే విడుదల చేయాలని, లేనిపక్షంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ హెచ్చరించారు. మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఫీజు రీయింబర్స్‌మెంట్ రాకపోవడంతో ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని, దీంతో వారు ఉన్నత చదువులకు వెళ్లలేక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కూడా ఫీజు రీయింబర్స్‌మెంటు విషయంలో ఇదే పరిస్థితి నెలకొని ఉందని, ప్రభుత్వాలు మారినా పరిస్థితులు మారడం లేదని పేర్కొన్నారు. గత మూడేళ్లుగా నిధులు విడుదల చేయకపోవడంతో కళాశాలల నిర్వహణ భారమై అద్దెలు చెల్లించలేని పరిస్థితుల్లో ఉన్నాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, కళాశాలల యాజమాన్యాలతో చర్చించాలని, వెంటనే నిధులు కేటామయించాలని డిమాండ్ చేశారు.

# ట్రాన్స్‌కో.. జర దేఖో




ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (అక్టోబరు 15) : అధికారుల నిర్లక్ష్యం మూలంగా జాతీయ రహదారి పక్కనే ప్రమాదం పొంచి ఉంది. నిత్యం ప్రజలు అటుగా రాకపోకలు సాగిస్తూనే ఉంటారు. పట్టణంలోని బెంగళూరు పాత జాతీయ రహదారి నేషనల్ మార్ట్‌కు ఎదురుగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ కారణంగా ఎప్పుడు ఏం జరుగుతుందోనని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. రోడ్డు విస్తీర్ణం కారణంగా దిగువకు పోయిన ట్రాన్స్‌ఫార్మర్‌ను విద్యుత్ శాఖ అధికారులు సరిచేయకుండా అలాగే వదిలేశారు. దీంతో చిన్నపాటి వర్షం వచ్చినా వరద నీరు కాస్తా ట్రాన్స్‌ఫార్మర్‌ను ముంచెత్తుతుంది. ఈ నేపథ్యంలో విద్యుత్ షాక్ వస్తుందని స్థానికులు చెబుతున్నారు. అధికారులకు ఈ విషయం ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రమాదకరంగా మారిన ట్రాన్స్‌ఫార్మర్‌కు దిమ్మెను ఏర్పాటు చేసి ఫెన్సింగ్ చేయాలని కోరుతున్నారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (అక్టోబరు 15) : ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ సందర్శించారు. మండల పరిధిలోని వెలిజర్ల గ్రామ పరిధిలో ఉన్న గొల్లకుంట తండాలో అదనపు పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని, గ్రామానికి మూడు కిలోమీటర్ల దూరం ఉండడంతో ఇబ్బంది పడుతున్నామని గ్రామస్థులు గతంలో తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ మేరకు జిల్లా అదనపు కలెక్టర్ వెలిజర్ల పోలింగ్ స్టేషన్‌తో పాటు గొల్లకుంట తండాను సందర్శించి అక్కడ ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. అదేవిధంగా బూర్గుల గ్రామంలోని పోలింగ్ కేంద్రాలను ఆమె పరిశీలించారు.

# అప్పుల బాధతో వ్యాపారి ఆత్మహత్య...



కోటపల్లి ,మేజర్ న్యూస్ (అక్టోబర్15): అప్పుల బాధతో ఓ వ్యాపారి ఆత్మహత్య చేసుకున్న సంఘటన వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ రాజు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కోటపల్లి మండల కేంద్రానికి చెందిన లక్కాకుల శివ కుమార్ (31) ఫర్టిలైజర్ షాప్ నిర్వహిస్తున్నాడు. జలసాలకు అలవాటు పడి అప్పుల ఊబిలో కూరుకు పోయాడు. అప్పు ఇచ్చిన వారు తిరిగి డబ్బులు ఇవ్వాలని వత్తిడి చేస్తున్నారు. దీంతో జీవితంపై విరక్తి చెంది శివ కుమార్ తన కారులో క్రిమి సంహారక మందు తాగి ఆత్మహత్య కు పాల్పడ్డాడు. మైలార్ దేవరం పల్లి గ్రామస్తులు పోలీసుల కు సమాచారం అందించగా, సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతుడు శివ కుమార్ కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృత దేహాన్ని పోస్టుమార్టం చేయడానికి వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. మృతుడి తండ్రి విజయ్ కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజు తెలిపారు.

# ఆవుల దొంగల అరెస్టు



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (అక్టోబరు 15) : రాత్రి వేళల్లో బైకుపై వెళ్లి వ్యవసాయ పొలాల వద్ద రెక్కీ నిర్వహిస్తూ అక్కడ ఉన్న ఆవులను దొంగిలిస్తున్న వ్యక్తులను పట్టుకొని షాద్‌నగర్ పోలీసులు మంగళవారం రిమాండ్‌కు తరలించారు. పట్టణ సీఐ విజయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఇటీవల ఫరూఖ్‌నగర్ మండలంలోని ఎల్లంపల్లి, వెలిజర్ల అదేవిధంగా కేశంపేట మండలంలోని వేముల్‌నర్వ గ్రామాలలో రైతులకు చెందిన పాడి ఆవులు దొంగిలించబడ్డాయి. ఈ విషయమై వెలిజర్ల గ్రామానికి చెందిన గడ్డం రాఘవేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు గంట్లవెల్లి గ్రామానికి చెందిన నందిగామ శ్రీధర్, వడ్ల శివకుమార్‌లు కలిసి ఆవులను దొంగిలించినట్లుగా గుర్తించారు. ఈ మేరకు వారిని అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

# కిడ్నాప్ కేసులో పరారీలో ఉన్న ఇద్దరి నిందితుల అరెస్ట్

కడ్తాల్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 15): కడ్తాల్ మండల కేంద్రం సమీపంలోని టోల్‌ప్లాజా వద్ద ఈనెల హైద్రాబాద్‌కు చెందిన పిట్ల కతల్‌పై 5న జరిగిన దాడి, కిడ్నాప్ కేసులో ఏ-2, ఏ-3, ఏ-4, ఏ-6 గా ఉన్న నలుగురు నిందితులను ఈనెల 6న అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించగా పరారీలో ఉన్న ఇద్దరు నిందితులను సోమవారం అధుపులోకి తీసుకొని రిమాండ్‌కు తర లించినట్లు కడ్తాల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శివప్రసాద్ తెలిపారు. ఈ మేరకు పిట్ల కతల్‌పై దాడికి పాల్పడి కిడ్నాప్ చేసిన కేసులో పరారీలో ఉన్న ఏ-1 అయిన నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండలం పోతెపల్లికి చెందిన వావిల్ల సంజీవ్‌కుమార్‌తో పాటు ఏ-5 అయిన వెల్దండ మండలం బర్కత్‌పల్లికి చెందిన కోడెల కొండల్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సి.ఐ వివరించారు. పిట్ల కతల్, వావిల్ల సంజీవ్‌కుమార్‌ల మధ్యవ్యాపార లావాదేవీలే కిడ్నాప్‌కు కారణంగా పోలీసుల విచారణలో తేలినట్లు మంగళవారం ఒక ప్రకటనలో సి.ఐ శివప్రసాద్ వెల్లడించారు.

# సెల్ ఫోన్ రికవరీ బాధితునికీ అప్పగించినపోలీస్అధికారులు




కేశంపేట్ మేజర్ న్యూస్ (అక్టోబర్ 15):మొబైల్ ఫోన్ పోతే దాదాపుగా దొరికే పరిస్థితులు ఉండవు. గతంలో ఫోన్ పోతే తిరిగి మన చేతికి వచ్చిన సందర్భాలు చాలా తక్కువ. ఈ సమస్యకు పరిష్కారంగా కేంద్ర టెలికాం విభాగం (%ణశీ%)కొత్త సేవలను తీసుకొచ్చింది. అదే సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిడీ రిజిస్ట్రీ (%జజు×=%) ఈ ఆధునిక సేవలను మొబైల్ యూజర్లకు అందుబాటులోకి తీసుకొచ్చింది కేంద్రం ప్రభుత్వం. తెలంగాణ రాష్ట్రం %జజు×=% ఆధునిక మొబైల్ యూజర్లను అందుబాటులోకి తేవడంతో పోలీసులు వ్యవస్థ చాలా కట్టుదిట్టంగా పనిచేస్తున్నారు. అదే తరహాలో కేశంపేట్ మండల పరిధిలోని నిడుదవెళ్ళీ గ్రామానికి చెందిన బడ్క మహేష్ తన ఫోన్ పోగొట్టుకోవడంతో కేశంపేట పోలీసులకు ఫిర్యాదు చేయగా (%జజు×=%) పోర్టల్ ద్వారా మొబైల్ ఫోన్ ట్రాక్ చేసి బాధితుడు మహేష్ కు ఫోన్ అందించినా కేశంపేట పోలీస్ స్టేషన్ సిఐ నరహరి ,ఎస్ ఐ రాజకుమార్.

## బాధితున్ని పరిమర్శించి ఆర్థిక సాయం : మాజీ ఎంపిటిసి రాజిరెడ్డి



**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న మల్లాపూర్ గ్రామపంచాయతీకి చెందిన పి జగన్ మోహన్ చికిత్స పొందుతున్న హైదరాబాదులో ఎం,ఎన్, జే ఆసుపత్రిలో బాధితున్ని కోతలాబాద్ మాజీ ఎంపిటిసి రాజిరెడ్డి పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాధితుడుకి ప్లేట్లెట్స్ పడిపోయి చికిత్స కొరకు డబ్బులు లేక చాలా ఇబ్బందుల్లో కుటుంబీకులు ఉన్నారని తెలిపారు. బీద కుటుంబానికి చెందిన జగన్మోహన్ కు ఆర్థిక సాయం అందించడానికి దాతలు ముందుకు రావాలని ఆయన కోరారు. మండలంలో ఉన్న దాతలు మానవత్వంతో ముందుకు వచ్చి ఈ ఫోన్ నెంబర్ కి 9908641903 డబ్బులు పంపించాలని ఆయన తెలియజేశారు.

## మధ్యాహ్న భోజనం పరిశీలించిన ఎంపీడీవో



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో నీ జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశా లో మంగళవారం మధ్యాహ్నం భోజనాన్ని ఎంపీడీవో శంకర్ నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు పాఠశాలలోని బాల బాలికలకు మధ్యాహ్న భోజ నం కింద విద్యార్థులకు అంది స్తున్న భోజనాన్ని పరిశీలించారు పాఠశాలలో బియ్యం నిల్వలు ఈ నెల వరకు సరిపోతాయా లేదా అని వివరాలు తెలుసుకున్నారు దసరా పండుగ అనంతరం పాఠశాల ప్రారంభమైన అనంతరం మండల అధికారి తనఖ నిర్వహించారు విద్యార్థులకు మంచి భోజనం అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు ఈకార్యక్రమంలో హెచ్ఎం రమాకాంత్ ఉపాధ్యాయులు ఉన్నారు.

## చేతుల పరిశుభ్రతను అలవాటుగా మార్చుకుందాం మీర్జాపూర్‌లో విద్యార్థుల ప్రతిజ్ఞ




**కోస్గి మేజర్ న్యూస్:** అపరిశుభ్రతతో కూడిన చేతుల వల్ల అనేక వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున చేతుల పరిశుభ్రతను అలవాటుగా మార్చుకుందామని విద్యార్థుల ప్రతిజ్ఞ చేశారు.మంగళవారం (గ్లోబల్ హండ్ వాష్‌డే) ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవం పురస్కరించుకొని కోస్గి మండలంలోని మీర్జా పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేతుల పరిశుభ్రత అవశ్యకత.. అనే అంశం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హరిత దళ సమన్వయకర్త(%చీ+జ% కోఆర్డినేటర్) వార్ల మల్లేశం మాట్లాడుతూ భోజనానికి ముందు మలవిసర్జన తర్వాత విధిగా చేతులు సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని అన్నారు. నిత్యం వివిధరకాల పనులను చేతులతో చేస్తామని, అనేక పదార్థాలను వస్తువులను తాకడం వలన చేతుల ద్వారా సూక్ష్మజీవులు శరీరాన్ని చేరి వ్యాధులు కలిగిస్తాయని అన్నారు. సుమారు 200కు పైగా వ్యాధులు సూక్ష్మజీవుల వల్ల వస్తున్నాయని తెలిపారు. మనిషి ఆరోగ్యం పరిశుభ్రత పైనే ఆధారపడి ఉందని శు భ్రమైన చేతులే అంటువ్యాధులను అరికట్ట గలవని అన్నారు. చేతులను ప్రతిరోజు కనీసం రెండుసార్లు సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని పేర్కొంటూ చేతులు కడుక్కునే విధానం పై విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కల్పించారు. అంతకుముందు సూక్ష్మ జీవుల వల్ల కలిగే వ్యాధులు జాగ్రత్తలు అనే విషయాలపై వీడియో ప్రదర్శన తిలకించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు వెంకట్రాంరెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉమామహేశ్వర దేవస్థానంలో నిత్య అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ చైర్మన్ బీరం మాధవరెడ్డి



**అచ్చంపేట. మేజర్ న్యూస్ :** అచ్చంపేట మండల పరిధిలోగల శ్రీశైల ఉత్తర ముఖ ద్వారమైన శ్రీ ఉమామహేశ్వర పుణ్యక్షేత్రానికి ఆలయ చైర్మన్గా నూతనంగా ఎన్నికైన బీరం మాధవరెడ్డి మంగళవారం ఆలయ ప్రాంగణాల్లో నిర్వహించే నిత్య అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులకు నిత్యాన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లచ్చునాయక్, ఆలయ కమిషనర్ ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### - జిల్లా అదనపు వైద్యాధికారి డాక్టర్ బి శ్రీనివాసులు





**గోపాలపేట మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే రోగాల బారిన పడకుండా ఉంటారని జిల్లా అదనపు అధికారి డాక్టర్ బి శ్రీనివాసులు తెలిపారు మండల పరిధిలోనిపొలికే పహాడ్ గ్రామంలో అనుమానిత జ్వర పీడిత సర్వే ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైద్యాధికారి పలు సూచనలు చేశారు కీటక జనిత వ్యాధులైన మలేరియా డెంగి చికెన్ గునియా వ్యాధులు రాకుండా తగు సూచనలు చేశారు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని వారానికి ఒకసారి ఇంటిలోని మంచినీటి వనరులైన నీటితొట్లను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకొని పాత నీటిని పారబోసి కొత్తనీటిని పట్టుకోవాలని దీని వలన దోమల లార్వా వృద్ధి చెందకుండా దోమల వ్యాప్తిని అరికట్ట వచ్చునని నివాస పరిసరాల్లో వాడి పడేసిన కొబ్బరి బోండాల్లో వాడని ప్లాస్టిక్ డ్రమ్ముల్లో పూల కుండీల్లో నిలువ చేసిన పాత టైర్లల్లో ఎయిర్ కూలర్ లలో పగిలిన మట్టి కుండలో మట్టి చిప్పల్లో వాడని రుబ్బు రోళల్లో నిలువ నీరు లేక వర్షపు నీరు చేరడం వల్ల వీటిలో దోమల సంతతి పెరిగి మనుషులను కుట్టడం వలన కీటక జనిత వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని ఈగల వలన అతిసార వ్యాధి టైఫాయిడ్ జ్వరం వచ్చే ప్రమాదం ఉంది అని తెలిపారు ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత పాటిస్తే ఆరోగ్యంగా ఉంటారని వివరించారు వర్షాకాలం కాబట్టి గ్రామాలలో అపరిశుద్ధ పరిస్థితులు ఉండే అవకాశం ఉన్నది కాబట్టి గ్రామపంచాయతీ సిబ్బంది ప్రజలు పరస్పర సమన్వయంతో ఎప్పటికప్పుడు గ్రామంలోని చెత్త మురికి నీరు నిలువ లేకుండా పారిశుద్ధ పనులు నిరంతరం శాస్త్రీయ పద్ధతిలో పూర్తి చేస్తే ప్రజలు వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఏఎంఓ కుమారస్వామి హెల్త్ కమిటీ హెల్త్ ఆఫీసర్స్ జి శ్రీనివాస్ సిద్ధ గౌడ హెచ్ ఎస్సు సుమిత్ర సుచిత్ర హెచ్ ఏ రమాదేవి ఆశ అంగన్వాడి సిబ్బంది ఉన్నారు.

## ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న మదనాపురం ఐకెపి ఏపీఎం కృష్ణవేణి ..?

### - కొన్నూరు గ్రామ మహిళా సంఘం అధ్యక్షురాలిని ఏడాదికే తొలగింపు..! - నిబంధనలు పాటించని ఐకెపి ఎపిఎం



మదనాపురం మేజర్ న్యూస్ : మదనాపురం మండలం కొన్నూరు గ్రామం లో గ్రామ మహిళా సంఘం అధ్యక్షురాలు ఎన్నిక 15.7.2023 న మదనాపురం మండలం ఏపిఎం, మండలం సిబ్బంది ఆధ్వర్యంలో ఎన్నిక జరిగింది. అధ్యక్షురాలి పదవి కాలం బైలా ప్రకారం 3సంవత్సరాలు ఉండగా 15 నెలలకే కొత్త అధ్యక్షురాలిని ఏ.పి.ఎం ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి మహిళా సంఘాల సభ్యులతో బలవంతంగా సంతకాలు పెట్టించి బుక్ కీపర్ ద్వారా తీర్మానం రాయించి మార్చడం జరిగింది. ఇప్పుడు ప్రభుత్వం మాది మేము చెప్పినట్లే చేయాలి అని గ్రామాలలో నాయకుల మాటలు విని ఏ.పి.ఎం. బై లా కు విరుద్ధంగా గ్రామాలలో కలగజేసుకొని రాజకీయం చేస్తుంది. గ్రామ మాజీ అధ్యక్షురాలు ఎందుకు ఏపి ఎం మేడం ఎవరి ద్వారా నన్ను తీసేశారు. ఎన్నుకున్నప్పుడు మా గ్రామానికి వచ్చి మహిళా సంఘాలతో మీటింగ్‌లు పెట్టి మహిళా సంఘాల సభ్యులతో చేతులు ఎత్తి జరిపేవారు. ఇప్పుడు అంతా అత్యవసరం ఏమొచ్చింది అని అడగగా నాకు సంబంధం లేదు మీరు మీరు ఊర్లలో చూసుకోండి అని సమాధానం చెబుతుంది. బుక్ కీపర్ సంధ్యను అడగగా ఆమె కూడా నాకు తెలియదు. నన్ను మదనాపురం సమైక్య భవనం దగ్గరికి రమ్మంటే వచ్చాను నాకు తెలియదు అని ఆమె చెబుతుంది. ఇంతకీ ఏ.పి.ఎం,సి.సిలు ఎందుకు ఉన్నట్లు మహిళా సంఘాలకు ఏమైన ప్రాబ్లం వస్తే ఎవరిని అడగాలి. మేము కూడా నెల తర్వాత ఇంటింటికి వెళ్లి మహిళా సంఘాల సభ్యులతో సంతకాలు తీసుకొచ్చి కొత్తవారిని మార్చమంటే మారుస్తారా అని అడిగితే మారుస్తారా . అదేవిదంగా మహిళా సంఘాలకు లోన్లు విడుదల అయ్యేటప్పుడు కూడా ఏపిఎం, సీసీలకు చేతివాటం ఇవ్వాల్సిందే ఈ విషయం మదనాపురం మండలంలోని ప్రతి గ్రామాల్లో ఉన్న మహిళా సంఘాల ఆవేదన ఇది ఏంటని ప్రశ్నిస్తే ఇప్పుడు కొత్తఏమి కాదు ఒక్కరు ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేస్తున్నారు. వీళ్లకు జీతాలు వస్తున్న మహిళా సంఘాలను పట్టిపీడిస్తున్నారు. కావాలంటే వెయ్యి మంది మహిళా సంఘాల మహిళలు ముందుకు వచ్చి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ విషయం పైన పీ డి, కలెక్టర్ మదనపురం మండల సమైక్య ఏపిఎం కృష్ణవేణి పై చర్యలు తీసుకోవాలని మహిళా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## ప్రభుత్వ పాఠశాలలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం

### - ముఖ్యఅతిథిగా అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జకియా సుల్తానా



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** సంస్కృతి సాంప్రదాయాల గురించి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియజేయా లని నారాయణపేట అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జకియా సుల్తానా అన్నారు. మంగళవారం నారాయణపేట జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో న్యాయ సేవా సంస్థ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యం లో అంతర్జాతీయ బాలిక దినోత్సవం నిర్వహించగా ముఖ్యఅతిథిగా న్యాయమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలకు గుడ్ టచ్‌బ్యాడ్ టచ్ గురించి పిల్లలకు అవగాహన కల్పించడం మనసంస్కృతి సాంప్రదాయాలను గురించి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు బాల బాలికలకు తెలియజేయాల న్నారు. బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను, అనర్థాలను నివారించి వారి హక్కులను తెలియజేసేందుకు మానవ హక్కుల ప్రకటనలో స్త్రీ, పురుష సమానత్వాన్ని ప్రతిబింబించేలా మహిళల ఆత్మ గౌరవాన్ని కాపాడటం జరగాలన్నారు. లింగ అసమానతలు, విద్యా పోషణ చట్టపరమైన హక్కులు మొదలగునవి బాల్య వివాహం పై, వివక్ష పై అవగాహన పెంచడం అని తెలిపారు. అలాగే ఏపీపీ సురేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ నాగేశ్వరి, ప్రిన్సిపాల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు డాక్టర్ కళ్యాణ్ నాయక్ మిడ్జిల్ మండలానికి రాక

**మిడ్జిల్ మేజర్ న్యూస్ :**మిడ్జిల్ మండల కేంద్రానికి తెలంగాణ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు డాక్టర్ కళ్యాణ భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు (మెంబర్షిప్ డ్రైవ్) పరిశీలనకు విచ్చేయుచున్నారు.కావున గిరిజన సోదరులు, సోదరీ మహిళలు, పైనా పేర్కొన్న మండలాల బూత్ అధ్యక్షులు శక్తి కేంద్ర ఇన్చార్జిల్లు సభ్యత్వ మండల ప్రముఖులు,అసెంబ్లీ ప్రముఖులు, జిల్లా ప్రముఖులు, మండల పాదాధికారులు, జిల్లా పాదాధికారులు,జడ్చర్ల అసెంబ్లీలోని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మరియు రాష్ట్ర నాయకులు, అందరు కూడా సభ్యత్వ పరిశీలన కార్యక్రమంలో పాల్గొనాలి అని పాలమూరు జిల్లా బిజెపి గిరిజన మోర్చ ఉపాధ్యక్షులు నరేష్ నాయక్ తెలియజేశారు.

# కడ్తాల్‌లో ఘనంగా మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాంకు ఘన నివాళి

- బిఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి కలామ్ చిత్రపటానికి నివాళులర్పించిన ఎల్.ఎన్.రెడ్డి
- కాంగ్రెస్ నాయకులతో కలిసి కలాం విగ్రహానికి నివాళులర్పించిన డిసిసి అధికార ప్రతినిధి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు






కడ్తాల్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 15): భారత మాజీ రాష్ట్రపతి దివంగత ఏపిజె అబ్దుల్ కలాం జయంతి కార్యక్రమాన్ని మంగళవారం కడ్తాల్ మండల కేంద్రంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ మండల కమిటిల ఆధ్వర్యంలో వేరు వేరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీశైలం–హైద్రాబాద్ జాతీయ రహదారి పక్కన బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కంబాల పరమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి కడ్తాల్ తాజా మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి హాజరై అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా కలాం దేశానికి అందించిన సేవలను ఈ సందర్భంగా లక్ష్మినర్సింహ్మారెడ్డి కొనియాడారు. అనంతరం వృద్ధులకు మిఠాయిలు, పండ్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కడ్తాల్ మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, మాజీ ఎంపిటిసి మంజులా చంద్రమౌళి, మార్కెట్‌కమిటి మాజీ డైరెక్టర్ లాయక్‌అలీ, బిఆర్ఎస్ నాయకులు నర్సింహ్మా, యాదయ్యగౌడ్, లింగప్ప, రామచంద్రయ్య, పుల్లయ్య, యాదయ్య వెంక టేష్, మహేష్, సురేష్, శ్రీకాంత్, రాజు, బాబ్లు తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా కడ్తాల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన అబ్దుల్ కలాం జయంతికి డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మాముదిరాజ్‌లు హాజరై కాంగ్రెస్ నాయకులతో కలిసి కలాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం దేశానికి ఆయన అందించిన సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీఖ్యా నాయక్, కాంగ్రెస్ నాయకులు వెంకటేష్,, జహంగీర్ బాబా, రామకృష్ణ, మాలె మల్లేష్, లకృతి నాయక్, మంకీ శ్రీను, క్యామ రాజేష్, బోసు రవి, ఏర్రోళ్ళ శ్రీకాంత్, రమేష్, భానుకిరణ్, మహేష్, సేవ్యా, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంబాద్ విద్యుత్ డివిజనల్ ఇంజనీర్‌గా రమేష్ చంద్ర బాధ్యతల స్వీకరణ



గండిపేట్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 15) : ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యల పరిష్కారంలో ముందుండి చొరవతో పని చేయడం జరుగుతుందని ఇబ్రహీంబాగ్ విద్యుత్ డివిజనల్ నూతన ఇంజనీర్ రమేష్ చంద్ర వెల్లడించారు. మంగళవారం ఆయన విద్యుత్ డివిజనల్ ఇంజనీర్ కార్యాలయంలో బాధ్యతలను స్వీకరించారు. ఈ మేరకు అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్లు అంబేద్కర్, రాజేష్, అసిస్టెంట్ ఇంజనీర్లు నరేందర్, జానీ మోహీనుద్దీన్, దుర్గాప్రసాద్, సంతోష్, విద్యుత్ ఉద్యోగుల సంఘం నేత ఎం.భాస్కర్ రెడ్డిలు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ పని చేసిన శివశంకర్ రాజేంద్రనగర్ విద్యుత్ సర్కిల్ డీఈ(టెక్నికల్)గా బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యుత్ సరఫరాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులందరూ సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ మేరకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా విద్యుత్ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

# పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పంపిణీ



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 15):ఆమనగల్లు మండల పశువైద్యాధికారి డాక్టర్ అగ్నివేష్ ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపాలిటి పరిధిలోని పాడిరైతులకు చెందిన 89 ఆవులు, 169 గేదెలకు ఉచితంగా గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అగ్నివేష్ మాట్లాడుతూ మున్సిపాలిటి పరిధిలోని కాలనీలు , గ్రామాలలో ఇంకను మిగిలివున్న పశుసంపదకు బుధవారం టీకాలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు, ఈ అవకాశాన్ని పాడిరైతులు, పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ అగ్నివేష్ కోరారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్య సిబ్బంది సులేమాన్, యాదయ్య, బురానొద్దిన్, పాలక్ష, గోపాలమిత్రలు హరీష్, రమేష్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# అబ్దుల్ కలాం సేవలు చిరస్మరణీయం

– బీజేఎంసీ కో ఆప్షన్ సభ్యులు టి.మలాకీరత్నం, కార్పొరేటర్ సాగర్‌గౌడ్‌లు



గండిపేట్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 15) : భారతర త్న అబ్దుల్ కలాం సేవలు చిరస్మరణీయమని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కో ఆప్షన్ సభ్యులు టి.మలాకీరత్నం, కార్పొరేటర్ సాగర్‌గౌడ్‌లు అన్నారు. మంగళవారం కార్పోరేషన్ పరిధిలోని దర్గా ఖలీజ్ ఖాన్ చౌరస్తాలో మలాకీరత్నం, బీజేఆర్ యూత్ ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు వారు అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా అబ్దుల్ కలాం చేసిన సేవలు ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమన్నారు. సాధారణ కుటుంబంలో పుట్టి అత్యున్నత పదవిని అలంకరించినా నిరాడంబరుడిగా ఆయన వేసిన ముద్ర మరువలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నవాబ్ ముంతాజ్, బషీర్, భాషా, విలేజ్ అధ్యక్షులు రాజు, కన్నా, గౌస్, బేగ్, అన్వర్ బేగ్, రాజు, రామ్ రాజ్, కుర్షిత్ బేగ్, ప్రవీణ్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కొలువు దీరిన శంషాబాద్ నూతన టువీహిలర్ కమిటీ





శంషాబాద్, మేజర్ న్యూస్ ( అక్టోబర్ 15) : శంషాబాద్ మండల్ టూ వీలర్ మెకానిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 10వ వార్షికోత్సవం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ శంషాబాద్ జోన్ బి. రాజేష్ లు స్థానిక కౌన్సిలర్లు వివిధ పార్టీ లీడర్లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నూతన కమిటీని ఎన్నుకున్నారు. తేది:14-10-2024, సోమవారం రోజున నూతన కార్యవర్గ సభ్యులను హెచ్ ఎం ఆర్ టువీలర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ కమిటీని ఎన్నుకున్నారు. దీనికి శంషాబాద్ టూ వీలర్ అసోసియేషన్ సభ్యులు ఆమోదించడం జరిగింది. దీనికి అధ్యక్షత నిర్వహించిన హెచ్ ఎం ఆర్ అధ్యక్షులు జి. అశోక్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఏం. జగన్ గౌడ్ , జనరల్ సెక్రెటరీ ఏ.నరేందర్ యాదవ్, ట్రెజరర్ ఎం. మహిపాల్ రెడ్డి, హెచ్ ఎం ఆర్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. శంషాబాద్ టూ వీలర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులుగా బొబ్బిలి ఉమామహేశ్వర్ ముదిరాజ్ని, నూతన అధ్యక్షులుగా కాసుల వెంకటేష్ గౌడ్ ని, వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ షఫీక్ ని, జనరల్ సెక్రెటరీగా బి మహేందర్ ని, ట్రెజరర్ గా టి విజయ్ కుమార్ ని జాయింట్ సెక్రెటరీ ఎండి అజీమ్ %ద% యస్. స్వామినాథ్ ని, కార్యవర్గ సభ్యులుగా : ఆర్. మహేందర్ ని, ఎస్.కె ఇమ్ రోజ్ ని, చంటి ని, శివలింగం ని, సాయికిరణ్ ని, రాఘవేంద్ర గౌడ్ ని, నవీన్ యాదవ్ ని, అరుణ్ కుమార్ యాదవ్ని, మధు గౌడ్ ని, బాలరాజు ని, మోత్య ని కార్యవర్గ సభ్యులుగా నియమించడం జరిగింది.

# పాడి రైతులు పశువులకు గాలికుంటు టీకాలు వేయించాలి

–ఈనెల 15నుంచి నవంబర్ 14వరకు గాలికుంటు టీకాలు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 15) : పాడి రైతులు పశువులకు తప్పని సరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్ శిరీష అన్నారు. మండల పరిధిలోని పల్గుట్ట గ్రామంలో మంగళవారం పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... ఈనెల 15నుంచి నవంబర్ 14 వరకు నెల రోజుల పాటు పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయడం జరుగుతుందన్నారు. చలికాలంలో పశువులు వ్యాధుల బారినపడకుండా ముందస్తుగా గాలికుంటు నివారణ టీకాలు వేయించుకోవాలని పాడి రైతులకు సూచించారు. గాలికుంటు వ్యాధి సోకిన పశువులు బలహీన పడడం, జ్వరంతో నోరు, నాలుక వద్ద బొబ్బలు ఏర్పడుతాయని, మేత మేయకపోవడం, చొంగ కార్చడం, గిత్తలు మధ్య పుండ్లు ఏర్పడడం వంటి లక్షణాలు కనిపిస్తాయన్నారు. పశువుల పాల ఉత్పత్తి తగ్గిపోతుందని, ఎద్దులలో పని సామర్థ్యం తగ్గడం జరుగుతుందన్నారు. గాలికుంటు నివారణ టీకాలు పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# శంషాబాద్ ఎమ్మార్వోను మర్యాదపూర్వకంగా కలిసిన పెద్దగోల్కొండ కాంగ్రెస్ పార్టీ నాయకులు



శంషాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 15) : శంషాబాద్ మండల పరిధిలోని పెద్దగోల్కొండ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు శంషాబాద్ మండల ఎం.ఆర్.ఓ కే.రవీందర్ దత్తు ని ఆయన ఛాంబర్ లో మరియదాపూర్వకంగా కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియ చేశారు. ఈ కార్యక్రమం లో అనేగొని శ్రీధర్ గౌడ్,ఎం.బోజి రెడ్డి,అనేగొని శ్రీకాంత్ గౌడ్,చర్ల బాయి చిరంజీవి,బి.శ్రీశైలం ముదిరాజ్,సి. శ్రీనివాస్,దేవేందర్,రాజశేఖర్ రెడ్డి,మధు ముదిరాజ్,ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# దీర్ఘకాలిక లోన్లు ఆలస్యం అవుతున్న మాట వాస్తవం

–సహకార సంఘం కార్యదర్శి నిమ్మ యాదగిరిరెడ్డి

కందుకూరు, మేజర్‌న్యూస్ ( అక్టోబర్ 15)కందుకూరు ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘంలో రైతులకు పంట ఋణాలు, దీర్ఘ కాలిక ఋణాలు అందిస్తున్నామని, దీర్ఘకాలిక ఋణాలలో సరియైన భూమిపత్రాలు అందించక పోవడంతో ఆలస్యం అవుతుందని ఆయన తెలిపారు. రైతులకు ఋణాలు ఇవ్వడంలో ఆలస్యం చేయడం సంఘం ఉద్దేశ్యం కాదని, వ్యవసాయ సహకార సంఘం రైతులదని తెలిపారు.

# కాంగ్రెస్ ప్రజా పాలనలోనే పేదలకు న్యాయం

★ టిపిసిసి ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్



ఘట్ కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 15): కాంగ్రెస్ ప్రజా పాలనలోనే పేదలకు న్యాయం జరుగుతుందని టిపిసిసి ఉపాధ్యక్షుడు, మేడ్చల్ నియోజవర్గం ఇన్చార్జీ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు.ఉమ్మడి ఘట్కేసర్ మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ ఎస్బిఆర్ గార్డెన్ లో , శామిర్ పేట ఉమ్మడి మండలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో తుంకుంటలోని మొగుళ్ల వెంకట్ రెడ్డి ఫంక్షన్ హాల్లో మంగళవారం ఇందిరమ్మ ఇళ్ళ కమిటీల ఏర్పాటును ఉద్దేశించి, కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వజ్రేష్ యాదవ్ పాల్గొని మాట్లాడుతూ... బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ ఇండ్ల పేరుతో తొమ్మిదిన్నర ఏళ్ళు కాలయాపన చేసి ఎన్నికల సమయంలో హడావిడి చేశారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ళ కమిటీలు ఏర్పాటు చేసి గ్రామాలలో ఆర్హులైన పేదలకు ఇండ్లు మంజూరుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.ఇండ్లులేని పేదలను తొలి ప్రాధాన్యంగా తీసుకొని ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థికసాయం అందిచనున్నట్లు పేర్కొన్నారు.పూర్తిగా ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు ముందుగా ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో ప్రాధాన్యం కల్పించనున్నట్లు వెల్లడించారు. అన్ని సంక్షేమ పథకాల అమలులో పారదర్శకంగా ఉంటామని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల కమిటీలకు సంబంధించి అన్ని గ్రామాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలు, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థల సభ్యులను భాగస్వామ్యం చేస్తామని చెప్పారు.కాగా, రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలకు ప్రతి నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇండ్లు నిర్మించనున్నారు. తెలంగాణలో తొలి విడతలో 4.50 లక్షల ఇళ్లు నిర్మించాలని ప్రభుత్వం టార్గెట్‌గా పెట్టుకుంది. అర్హులకు ఒక్కో ఇంటికి రూ.5 లక్షలు ఇస్తామని చెప్పారు. ఎస్సీ, ఎస్టీలకు మరో రూ.లక్ష అదనంగా కలిపి రూ.6 లక్షలు అందిచనున్నట్లు ప్రభుత్వ పెద్దలు ఇది





వరకే ప్రకటించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మించగా.. తాజాగా వాటి స్థానంలో ఇందిరమ్మ ఇండ్లను తీసుకురానున్నారు. అపార్ట్‌మెంట్ల మాదిరిగా కాకుండా.. లబ్ధిదారుల సొంత జాగాలో మె?త్తం 4 దశల్లో ఈ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేయనున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు కర్రె రాజేష్, ఘట్ కేసర్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, పోచారం మున్సిపాలిటీ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఘట్కేసర్ మున్సిపాలిటీ అధ్యక్షుడు మామిండ్ల ముత్యాలు యాదవ్, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్పార్క్ హాస్పటల్ వద్ద యూటర్న్‌ని పునరుద్ధరించండి

★ పీర్జాదిగూడ, పర్వతాపూర్లకు రాకపోకలకు తీవ్ర సమస్యగా మారింది

★ మేయర్ అమర్ సింగ్ కి కాంగ్రెస్ నాయకుడు కొల్తూరి సాయి విజ్ఞప్తి



మేడిపల్లి మేజర్ న్యూస్ (అక్టోబర్ 15): వరంగల్ జాతీయ రహదారిపై స్పార్క్ ఆసుపత్రి వద్ద యూటర్న్ ని పునరుద్ధరించాలని మంగళవారం మేయర్ అమర్సింగ్ ని కాంగ్రెస్ నాయకుడు కొల్టూరి సాయి కార్పొరేషన్ కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేసి విజ్ఞప్తి చేశారు. ఉప్పల్ నుంచి పీర్జాదిగూడ, పర్వతాపూర్, కాచవాని సింగారం, ప్రతాప్ సింగారంలకు వేళ్లె ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులకు గురువుతున్నారని కొల్తూరి సాయి పేర్కొన్నారు.గతంలో పీర్జాదిగూడ కమాన్ వద్ద ఉన్న ట్రాఫిక్ సిగ్నల్స్ తొలగించి జాతీయ రహదారి స్పార్క్ హాస్పటల్ వద్ద యూటర్న్ ఏర్పాటు చేశారని, తాజాగా అది కాస్తా మూసివేయడంతో వాహనదారులు తీవ్ర అవస్థలు ఎదుర్కొవల్సి వస్తోందని అన్నారు. యూటర్న్ తొలగించడంతో దాదాపు ఉప్పల్ డిపో ముందు నుంచి తిరిగి రావాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ట్రాఫిక్ పోలీస్ అధికారులతో చర్చించి యూటర్న్ యథావిధిగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని ఆయన మేయర్ ని కొరారు. సానుకూలంగా స్పందించిన మేయర్ అమర్సింగ్ సంబంధిత అధికారులతో చర్చించి సమస్యను పరిష్కరిస్తానని హామి ఇచ్చారని తెలిపారు.

# పశువులకు సీజనల్ టీకాలు వేయించాలి

## పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి సదానందం



కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 15): పశువుల్లో గాలికుంటు వ్యాధి నివారణకు ముందస్తుగా ఎఫ్ఎండీ (గాలికుంటు) వ్యాధి నివారణ టీకా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి సదానందం తెలిపారు. మంగళవారం కొడంగల్ పశువైద్యశాలలో నిర్వహించిన టీకా కార్యక్రమాన్ని కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్ ఆథారిటీ ప్రత్యేకాధికారి కె.వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారి సదానందం, ఏడీఏ నోహ మాట్లాడుతూ పశుపోషణ వల్ల రైతులు ఎంతో ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారన్నారు. పశువులకు గాలికుంటు వ్యాధి ప్రమాదకరమైందని, ఈ వ్యాధి సోకిన పశువుల నోటిలో, కాళ్లలో పుండ్లు ఏర్పడి మేత మేయక, నడవలేక నీరసిస్తాయన్నారు. పాల ఉత్పత్తిని గణనీయంగా తగ్గించి పాడి రైతులకు అపార ఆర్థిక నష్టాలను కలిగించే గాలికుంటు వ్యాధి నివారణ కోసం ప్రతీ పశువుకు ఉచితంగా టీకాలు అందిస్తున్నామని తెలిపారు. పశువుల్లో సీజనల్‌గా వచ్చే వ్యాధుల పట్ల నిర్లక్ష్యం చేయకుండా రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఉచిత గాలికుంటు టీకా కార్యక్రమం నవంబరు 14 వరకు కొనసాగుతుందని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశువైద్యుడు పరమేశ్, జేఈవో వెంకటయ్య, సిబ్బంది శేఖర్, గోపాలమిత్ర శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మైబూబ్ సుభాని దర్గా ఉర్సు ఉత్సవాలు....



తాండూర్ రూరల్,మేజర్‌న్యూస్(అక్టోబర్ 15):తాండూరు మండల పరిధిలోని చంద్రవంచ గ్రామంలో మహబూబ్ సుభాని దర్గా ఉర్సు ఉత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.గ్రామంలోని మసీద్ నుంచి గంధం, జెండాలు చేతబూని బ్యాండ్ మేలాల నడుమ ఊరేగింపుగా తీసుకెళ్లారు. గ్రామస్తులందరూ దర్గా వద్దకు చేరుకొని పూలు, గంధం పువ్వులు లో సమర్పించి ప్రత్యేక ఫాతేహాలు, ఖురాన్ ను నిర్వహించారు. కులమతాలకు అతీతంగా గ్రామస్తులు ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సుదర్శన్ రెడ్డి,రవిశంకర్ పటేల్, గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన కాదు..ప్రజా వ్యతిరేక పాలన

★ దామగుండం జేఏసీ నాయకుల ముందస్తు అరెస్ట్







పూడురు మేజర్ న్యూస్ (అక్టోబర్ 15): ప్రజా పాలన పేరుతో తెలంగాణలో నిర్బంధ పాలన నడుస్తుందని దామగుండం జేఏసీ అధ్యక్షులు వెంకటయ్య, మాజీ ఎంపీపీ మల్లేశం పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని నేవీ రాడార్ స్టేషన్ ఏర్పాటుకు వస్తున్న సీఎం రేవంత్ రెడ్డి, రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌లను అడ్డుకుంటారని నెపంతో అర్ధరాత్రి జేఏసీ, బిఆర్ఎస్ నాయకులను గృహనిర్బంధం చేసి పలు పోలీస్ స్టేషన్లకు తరలించారు ఇదిలా ఉంటే పూడురు నుంచి దామగుండం మన్నెగూడ వెళ్లే ప్రధాన రోడ్లను పోలీసులు మూసివేశారు. అధికారులు సభా స్థలం వద్ద పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శంకుస్థాపన అడ్డుకుంటారని ఉద్యమకారులను అక్రమంగా అరెస్టు చేయడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. ఇకనైనా నేవీ రాడార్ పై వస్తున్న అపోహలను పోగొట్టుకుంటే ఎంతటి ఉద్యమానికైనా వెనుకడుగు వేసేది లేదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రజా పాలన పేరుతో ప్రజా వ్యతిరేక పాలన కొనసాగుతుందని మండిపడ్డారు. దేశ రక్షణ దేశ అభివృద్ధి తోపాటు ప్రజా సంక్షేమం కూడా అంతే ముఖ్యమని అన్నారు ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే పాలన ఎంతోకాలం నడవదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు రామన్న మాదిగ, ఏరాన్ పల్లి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బుచ్చన్న, సునంద, బుగ్గన, మాజీ ఎంపీటీసీ మాణిక్యం గౌడ్, ప్రవీణ్ కుమార్, యాదయ్య, జంగయ్య, ఫరీద్, వివిధ గ్రామాల బిఆర్ఎస్ నాయకులు జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నేతల ముందస్తు అరెస్ట్



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 15): వికారాబాద్ జిల్లా పూడూరు మండల పరిధిలోని దామగుండం అడవి ప్రాంతంలో నిర్మిస్తున్న నేవీ రాడర్ నిర్మాణాని అడ్డుకునేందుకు వెళ్తున్న బిఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... అక్రమ అరెస్టులతో పోరాటాన్ని ఆపలేరని అన్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రాంరెడ్డి, మండల నాయకులు కొత్త బలిజ రాజు, మండల ప్రధాన కార్యదర్శి గజ్జి లక్ష్మయ్య, మండల నాయకులు మలే కృష్ణయ్య గౌడ్, సారా శ్రీనివాస్, నాగని బిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కెవి గౌడ్ జన్మదిన వేడుకలు

★ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరేలా కృషి చేస్తా : కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ గౌడ్



మేడిపల్లి మేజర్ న్యూస్ (అక్టోబర్ 15): తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు చేరే విధంగా తన వంతు కృషి పార్టీకి అంది స్తానని పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ నాయకులు కె. వెంకటేష్ గౌడ్ అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మేడ్చల్ మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుధీర్ రెడ్డి ని తన నివాసంలో కలిసి అశీసులు తీసుకున్నారు.ఈ కార్యక్రమం లో పీర్జాదిగూడ కో ఆప్షన్ సభ్యులు చిలుముల జగదీశ్వర్ రెడ్డి, నాయకులు ప్రభాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా దుర్గామాత నిమజ్జనం





చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 15) ః చేవెళ్ల మండలం గొల్లగూడ గ్రామంలో దుర్గామాత శోభాయాత్ర కన్నుల పండువగా నిర్వహించారు. దేవిశరన్నవరాత్రి ఉత్సవాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన గ్రామస్థులు అమ్మవారి నిమజ్జన ఉత్సవం వైభవంగా జరిపించారు. అమ్మవారి శోభాయాత్ర, గ్రామంలోని ప్రధాన వీధులగుండా కన్నుల పండువగా సాగింది. ఉత్సవంలో గ్రామస్థులు, హనుమాన్ ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, మంగళహారతులతో అమ్మవారిని పూజించి తమ మొక్కులు తీర్చుకున్నారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ ఉత్సవంలో హనుమాన్ ఆలయ కమిటీ చైర్మెన్ చెవుల శంకరయ్య, వైస్ చైర్మెన్ తూర్పు కృష్ణ, కమిటీ సభ్యులు పసులాది ముకుందంగౌడ్, ఇంజమూరి నరేంద్రగౌడ్, ఆశన్నుల మనోహార్‌గౌడ్, బంటు మహేందర్, కరినోళ్ల సత్తయ్య, చెవుల సత్యనారాయణ, నాగుల శంకర్‌గురుప్రసాద్, మోతే శ్రీశైలం, ఆలువాల కుమార్, పసులాది విజయ్‌గౌడ్, పాపయోళ్ల మహేందర్, పైలు భాస్కర్, మొండివాగు శ్రీనివాస్, చంద్రయ్యల్లా శశివర్దన్, చెవుల మహేందర్, గ్రామస్థులు, యువకులు, మహిళలు తదితరులు ఉన్నారు.

# పశుసంపదకు గాలికుంటువ్యాధి నివారణ టీకాలు పంపిణీ

★మాడ్గుల, ఇర్విన్ పశువైద్య కేంద్రాల పరిధిలో నవంబర్ 14వరకు ఉచితంగా టీకాలు పంపిణీ

★పాడిరైతులు, పశుపోశకులంతా సద్వినీయోగం చేసుకోవాలి : మాడ్గుల, ఇర్విన్ పశువైద్యశాలల డాక్టర్లు శ్రీకర్‌రెడ్డి, శేఖర్‌యాదవ్‌లు





మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 15): పశుసంతతిలో వచ్చే సీజనల్ వ్యాధులు, గాలికుంటు వ్యాధుల నివారణకు రాష్ట్ర ప్రభుత్వం పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఆవులు, ఎద్దులు, గేదెలతో పాటు దూడలకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు మాడ్గుల, ఇర్విన్ పశువైద్యశాలల డాక్టర్లు శ్రీకర్‌రెడ్డి, శేఖర్‌యాదవ్‌లు తెలిపారు. ఈనెల 14 నుండి నవంబర్ 14వరకు మాడ్గుల, ఇర్విన్ పశువైద్యకేంద్రాలకు చెందిన రెండు బృందాలు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని వారు వివరించారు. కార్యక్రమంలో భాగంగా తొలిరోజు మాడ్గుల వెటర్నరీ డాక్టర్ శ్రీకర్‌రెడ్డి ఆధ్వర్యంలో అదే విధంగా ఇర్విన్‌లో వెటర్నరీ డాక్టర్ శేఖర్‌యాదవ్ ఆధ్వర్యంలో పశుసంపదకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పంపిణీని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి సోకిన పశువులు తీవ్ర అనారోగ్యానికి గురై నోటిలో, కాలి గెట్టెల్లో పుండ్లు ఏర్పడి పాల దిగుబడి కోల్పోతాయని తెలిపారు. పాడిరైతులు, రైతులు, పశుపోశకులంతా తమ పశుసంతతికి విధిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని వారు కోరారు. ఆయా గ్రామాలలో నిర్వహించిన టీకాలు పంపిణీలో వెటర్నరీ డాక్టర్లతో పాటు పశువైద్య సహాయకులు, సిబ్బంది, గోపాలమిత్రలు, పాడిరైతులు పాల్గొన్నారు.

# వైద్యం కోసం ఆర్థిక సహాయం అందించిన వైభవ్‌రెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 15) ః చేవెళ్ల మండలం మీర్జాగూడ గ్రామానికి చెందిన జెగళ్ల కుమార్ ప్రమాదవశాత్తు బైక్‌పై నుంచి పడిపోయి తలకు తీవ్రగాయమై నగరంలోని ప్రీమియర్ ఆసుపత్రిలో బ్రెయిన్ ఆపరేషన్‌కు రూ.3లక్షల వరకు ఖర్చులు అయ్యాయి. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న చేవెళ్ల మండల బీజేపీ యువనాయకులు డాక్టర్ మల్గారి వైభవ్‌రెడ్డి ఆసుపత్రికి వెళ్లి కుమార్ ఆరోగ్య పరిస్థితి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. కుమార్ వైద్య ఖర్చులకు తనవంతు ఆర్థిక సహాయం అందజేయడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్థులు వైభవ్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా వైభవ్‌రెడ్డి మాట్లాడుతూ.... ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జెగళ్ల కుమార్ వైద్య ఖర్చులకు దాతలు తమవంతు సహకారం అందించాలని సూచించారు. ప్రస్తుతం కుమార్ కొలుకుంటున్నాడని, మరో రూ.3లక్షల వరకు వైద్యం కోసం ఖర్చు అవుతుందన్నారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ సామ మాణిక్యరెడ్డి తదితరులు ఉన్నారు.

## అబ్దుల్ కలాం ఆశయ సాధన కోసం యువత పని చేయాలి

– బీజేఎంసీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 15) : మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం ఆశయ సాధన కోసం యువత పని చేయాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం మాజీ రాష్ట్రపతి, భారతరత్న, స్వర్గీయ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని కార్పోరేషన్ పరిధిలోని హైదర్‌షాకోట్‌లో అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పూలపల్లి కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. అబ్దుల్ కలాం శాస్త్రవేత్తగా తనదైన ముద్ర వేశారని గుర్తు చేశారు. రాష్ట్రపతిగానూ ఆయన ఎంతో నిరాడంబరంగా ఆయన సేవలు అందించారని గుర్తు చేశారు. ఆయన స్ఫూర్తిని నేటి యువత అందిపుచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షుడు అంకం శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు తలారి ప్రేమ్‌కుమార్, సీనియర్ నాయకులు కొరివి గణేష్, కట్ట విష్ణు, శ్రీనివాస్ ముదిరాజ్, రాంప్రసాద్, శంకర్, సుధాకర్, శాంతి కుమార్, అమర్‌సింగ్, మేడ సుధాకర్, ఈ.కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థికి ఎన్‌ఆర్‌ఐ చేయూత ప్రత్యేకంగా అభినందించిన కేటీఆర్



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (అక్టోబరు 15) ః పుట్టింది పేద కుటుంబంలోనే అయినా పట్టుదలతో లక్ష్యాన్ని ఎంచుకొని విజయం సాధించిన భైరమోని మేఘనను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ప్రత్యేకంగా అభినందించారు. షాద్‌నగర్ పట్టణానికి చెందిన భైరమోని రమేష్, మంజుల దంపతులు ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రి ముందు టిఫిన్ సెంటర్ నిర్వహిస్తూ తమ కూతురు మేఘనను చదివించారు. లక్ష్యంతో చదివిన మేఘన ఎంబీబీఎస్ సీటు సాధించడంతో షాద్‌నగర్ పట్టణంలో ఆమెకు ప్రముఖులు అభినందనలు తెలిపారు. మేఘన విషయం తెలుసుకున్న ఎన్‌ఆర్‌ఐ పొట్టి శ్రీనివాసులు తక్షణ సహాయంగా 40 వేల రూపాయలను అందించి, మేఘన ఎంబీబీఎస్ పూర్తయ్యే వరకు ఖర్చులన్నీ భరిస్తానని హామీ ఇచ్చారు. షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్ సమక్షంలో మాజీ మంత్రి కేటీఆర్‌ను కలుసుకొని విషయం తెలుపగా ఆయన మేఘనను ప్రత్యేకంగా అభినందించారు. పేద విద్యార్థులకు పార్టీ కార్యకర్తలు అండగా ఉంటూ సహాయ, సహకారాలు అందించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బచ్చలి నర్సింహ్మా, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలపై డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వి.పి. గౌతమ్‌కి వినతి పత్రం..



మణికొండ, మేజర్ న్యూస్(అక్టోబర్ 15)ః మణికొండ మున్సిపల్‌లోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కలిసి మున్సిపల్‌లోని నెక్నాంపూర్, నెమలీనగర్, పుప్పాలగూడ, వెంకటేశ్వరకాలనీ, బాపుహిల్స్ కాలనీ, పంచవటి కాలనీలో ఉన్న రోడ్ల పరిస్థితి, వీధి దిపాల గురించి పలుమార్లు మున్సిపల్ అధికారులకు విన్నవించుకున్నా ఎలాంటి పనులు ముందు పడకపోవడంతో మంగళవారం మాసాబ్ ట్యాంక్‌లో ఉన్న కమీషనర్ మరియు డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వి.పి. గౌతమ్‌ను కలిసి వారికి రోడ్ల పరిస్థితి, నాసిరకం పనులు మరియు మెయింటనెన్స్‌ల గురించి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలోనే అధికారులతో మాట్లాడి సమస్యలపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సితారాం దూళిపాళ, కుంభగళ్ల ధనరాజ్, అందెలక్ష్మణ్‌రావు, ఉపేందర్‌రెడ్డి, సంగం శ్రీకాంత్, కందడ ప్రవీణ్‌కుమార్, యాలల కిరణ్; షేక్ అస్సాక్ అలీ, షేక్ ఆరీఫ్, బన్ని, కిర్తిలతాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఆలస్యం కాకుండా లోన్‌లు ఇవ్వాలి

★పీఏసీఎస్ డైరెక్టర్ ఎస్.వెంకట్రామ్‌రెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( అక్టోబర్ 15): రైతులకు పంటఋణాలు, దీర్ఘకాలిక ఋణాలను ఆలస్యం చేయకుండా ఇవ్వాలని పీఏసీఎస్ డైరెక్టర్ ఎస్.వెంట్రామ్‌రెడ్డి కోరారు. కందుకూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో రైతులకు లోన్ ఇవ్వడంతో అలసత్యం వహిస్తున్నారని ఆరోపిస్తూ మంగళవారం డీసీసీబీ జనరల్ మేనేజర్ ప్రభాకర్‌రెడ్డికి సొసైటీ డైరెక్టర్ సాధ పాండురంగారెడ్డితో కలిసి వినతిపత్రం అందజేశారు. సకాలంలో ఋణాలు అందక రైతులు ఇబ్బందుకు గురి అవుతున్నారని ప్రత్యేక చొరవ తీసుకుని వెంటనే లోన్లు ఇచ్చే విధంగా కృషి చేయాలని కోరినట్లు వెంకట్రామ్‌రెడ్డి తెలిపారు.

# 4 శాతం లేని ఓసీలకు 10 శాతం కోట ఎలా..?

★ రాష్ట్రంలో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల అమలు వల్ల బీసీలకు అన్యాయం ★ డీఎస్సీ, మెడికల్ కౌన్సిలింగ్ లలో బీసీలు తీవ్రంగా నష్టపోయారు

★ సీఎం రేవంత్ రెడ్డి ఈడబ్ల్యూఎస్ కోటను సవరించాలి ★ బీసీ జాతీయ కార్యవర్గ సభ్యులు రాజ్ కుమార్ కందుకూరి



తాండూరు మేజర్ న్యూస్ (అక్టోబర్ 15): తెలంగాణ ప్రభుత్వం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను ఎస్సీ ఎస్టీ బీసీలకు కేటాయించిన 49.5% నుండి ఈడబ్ల్యూఎస్ వర్గాలకు కేటాయించడంతో బీసీ వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని తాండూర్ నియోజకవర్గం బీసీ సంఘం కన్వీనర్ జాతీయ కార్యవర్గ సభ్యుడు కందుకూరి రాజ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈడబ్ల్యూఎస్ కోట ఖరారు చేయకుండా రిజర్వేషన్లు అమలు చేయడంతో ఇటీవల డీఎస్సీలో మరియు మెడికల్ కౌన్సిలింగ్లో సీట్లలో బీసీలు నష్టపోయి ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులు భారీగా లబ్ధి పొందారని పేర్కొన్నారు. రాష్ట్రంలో నాలుగు శాతం లేని ఈడబ్ల్యూఎస్ వాళ్లకు 10 శాతం ఎలా అమలు చేస్తారని రాజ్ కుమార్ ప్రశ్నించారు. కేంద్ర నిర్ణయాన్ని చాలా రాష్ట్రాలు అమలు చేయడం లేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అలాంటి నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. ఇటీవల జరిగిన యూనివర్సిటీ అడ్మిషన్స్ లో మెడికల్ మరియు ఇంజనీరింగ్ కౌన్సిలింగ్ లలో బీసీ విద్యార్థులు పెద్ద ఎత్తున నష్టపోయారని ముఖ్యంగా డీఎస్సీలో బీసీ అభ్యర్థులకు 70.30 కట్ ఆఫ్ మార్క్స్ ఉంటే ఈడబ్ల్యూఎస్ వాళ్లకు 61.87 కట్ ఆఫ్ మార్క్స్ తో ఉద్యోగాలు పొందారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా చొరవ తీసుకొని రిజర్వేషన్ల కూటను సవరించాలని కోరారు.

# దామగుండంలో ఏర్పాటు అవుతున్న నేవీ రాడార్ ప్రకృతికి తీరని ముప్పు

★ బిఆర్ఎస్వీ జిల్లా అధికార ప్రతినిధి దత్తు వెల్లడి

తాండూరు మేజర్ న్యూస్ (అక్టోబర్ 15): వికారాబాద్ జిల్లా కేంద్రం ప్రాంతంలో ఏర్పాటు కు శ్రీకారం చుట్టిన నేవీ రాడా ర్ కేంద్రం పకృతి కి ముప్పు అని బిఆర్ఎస్ వీ జిల్లా అధికార ప్రతినిధి దత్తత్రేయ రావు పేర్కొన్నారు నేవి రాడర్ ఏర్పాటుకు నిరసనగా తాండూరు టౌన్ లో మంగళవారం నాడు నల్ల బ్యాడ్జి లతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా బి ప్రాయం లేకుండా రాడా ర్ ఏర్పాటు కు భూమి పూజ చేయడం తీవ్ర అన్యాయం అని అన్నారు. నేవి రాడా ర్ ఏర్పాటు తో తీవ్రమైన ముప్పు ఏర్పడుతుంది అని అన్నారు. కేంద్ర రాష్ట ప్రభుత్వాలు ప్రజల బాగోగులు పట్టించు కోకుండా నిర్ణయం తీసుకోవడం ఏమిటీ అని దత్తు ప్రశ్నించ్చారు. ఈ కార్యక్రమం లో యువ నేతలు బాను, సాయి, నరేష్, రమేష్, అరవింద్, వినయ్, విజయ్,



తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఘట్‌కేసర్ వడ్డెర సంఘం అధ్యక్షులు మ్యాగని నర్సింగ్‌రావు జన్మదిన వేడుకలు

ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(అక్టోబర్, 15): ఘట్‌కేసర్ మున్సిపాలిటీ వడ్డెర సంఘం అధ్యక్షులు మ్యాగని నర్సింగ్‌రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఘట్‌కేసర్‌లో జరిగిన వేడుకల్లో ఎంఆర్‌పిఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మీసాల మల్లేష్, ఘట్‌కేసర్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మేకల దాసు, ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు, వడ్డెర సంఘం నాయకులు, కులస్తులు, యువకులు, అభిమానులు పాల్గొని

నర్సింగ్‌రావును శాలువా, పూలమాలలతో సన్మానించి కేక్‌కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో నవీన్, రవి, నర్సింహ, ఎల్లేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

కీసర,మేజర్‌న్యూస్ః పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో అక్టోబర్ 15 తేదీ నుండి నవంబర్ 14వ తేదీ వరకు, మూడు నెలల వయస్సు పైబడిన దూడలకు, ఆవులకు, గేదెలకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయనున్నట్లు కీసర మండల పశువైద్యాధికారి డా.శ్యామల తెలిపారు. గాలికుంటు వ్యాధి వైరస్ వల్ల వస్తుందని, ఈ వ్యాధి సోకిన పశువులు అధిక జ్వరం కలిగి ఉండటంతో పాటు నోటిలో పుండ్లు ఏర్పడి మేత మేయలేక పోవడం కాలి గిట్టలలో పుండ్లు ఏర్పడి నడవలేక పోతాయని, పాల దిగుబడి పూర్తిగా తగ్గిపోయి పాడి రైతులకు ఆర్థికంగా నష్టపోయే అవకాశం ఉంటుందని తెలియజేశారు. గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించడం వల్ల వ్యాధిని సులభంగా నివారించవచ్చునని దానికి పాడి రైతులు అందరూ విధిగా తమ పశువులకు టీకాలు వేయించాలని సూచించారు. ప్రతి పశువు చెవికి గుర్తింపు(చేవి పోగుల ట్యాగ్ )ఉండాలని పోగుల నెంబర్ లేని పశువు చెవికి ఖచ్చితంగా గుర్తింపు ట్యాగ్ వేయించాలన్నారు. పాడి రైతులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చీర్యాల్ జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ ప్రవీణ్ గౌడ్, కీసర పశువైద్య సహాయకుడు సంతోష్, సిబ్బంది యాదగిరి, కుమార్, మల్లేష్ పాల్గొన్నారు.

**ఉద్యమ కారుల ఫోరమ్ మల్కాజ్గిరి అధ్యక్షులుగా పుట్నాలకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నిక**

ఆల్వాల్, మేజర్ న్యూస్ : తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ ఎన్నికల్లో మల్కాజ్గిరి అధ్యక్షులుగా ఆల్వాల్ కు చెందిన పుట్నాలకృష్ణ శనివారం నామినేషన్ సమర్పించిగా శుక్రవారం పుట్నాలా కృష్ణ ముదిరాజ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు దా. చీమ శ్రీనివాస్ ఆ మేరకు కృష్ణకు నియామాక పత్రాన్ని అందించారు. యూ. టి . ఎఫ్. మల్కాజ్గిరి అధ్యక్షులుగా పుట్నాలకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఆయనను ఆల్వాల్ సర్కిల్, మచ్చుబోల్లారం రుక్మిని ఎంక్లేవ్ లో గల తెలంగాణా తల్లి విగ్రహం వద్ద ప్రధాన కార్యదర్శి పాటోళ్ళ సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉద్యమ కారులు శాలువాతో ఘనంగా సన్మానించారు.

## ఈ నెల 17న జిల్లా గంథ్రాలయ సంస్థ చైర్మన్‌గా రాజేశ్‌రెడ్డి ప్రమాణస్వీకారం



బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (అక్టోబరు 15): ఈ నెల 17న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా రాజేశ్‌రెడ్డి ప్రవ మాణ స్వీ కా ర ం చేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ బొంరాస్‌పేట్, దుద్యాల మండలాల అధ్యక్షులు నర్సిములుగౌడ్, ఆవుటి శేఖర్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ గ్రంథాలయ ఆవరణలో ఉదయం 11 గంటలకు జరిగే కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని వారు కోరారు.

## విద్యుత్ శాఖ కొడంగల్ ఏడీఈ బదిలీ



కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 15): విద్యుత్ శాఖ కొడంగల్ ఏడీఈగా విధులు నిర్వహిస్తున్న నవీన్‌కుమార్ బదిలీ అయ్యారు. కొడంగల్‌లో మూడున్నర సంవత్సరాల పాటు విధులు నిర్వహించిన ఆయన బదిలీల్లో భాగంగా హైదరాబాద్‌కు వెళ్లినట్లు తెలిపారు. ఆయన స్థానంలో కొడంగల్ నూతన ఏడీఈగా వికారాబాద్‌లో ఏఈగా విధులు నిర్వహిస్తున్న అర్జున్ బాధ్యతలు చేపట్టనున్నట్లు ట్రాన్స్‌కో సీఎండీ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏడీఈ నవీన్‌కుమార్ మాట్లాడుతూ కొడంగల్ నియోజకవర్గంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేయడం జరిగిందని, రైతులు, విద్యుత్ వినియోగదారులకు ఎల్లవేళాల అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించినట్లు తెలిపారు.

## డీఎస్సీ వెరిఫికేషన్‌లో పాల్గొన్న కలెక్టర్ ప్రతీక్ జైన్....



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(అక్టోబర్ 15):వికారాబాద్ జిల్లా కేంద్రంలోని జడ్పీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మంగళవారం డీఎస్సీ వెరిఫికేషన్ జరిగింది. ఈ వెరిఫికేషన్ జిల్లాలో అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) సుధీర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల పోస్టింగ్ కౌన్సిలింగ్ ప్రక్రియ మంగళవారం సాయంత్రం వరకు జరిగింది. ఈ క్రమంలో అన్ని ఎస్ఎలు మరియు ఎల్‌పి(హిందీ),ఎస్ఎ(హిందీ), ఎస్జీటీ(స్పెషల్ ఈడిఎన్) మినహా అన్ని ఎస్జీటీలు,ఎల్‌పిలు,పిఈటి మరియు పిడిల కౌన్సిలింగ్ ప్రక్రియ పూర్తి కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అడిషనల్ కలెక్టర్( రెవెన్యూ) లింగ్యా నాయక్, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ ఉమాహరతిలు పాల్గొని ఎంపిక కాబడిన అభ్యర్థులకు ఉత్తర్వులు జారీ చే శారు.

# ఆలయ నిర్మాణానికి విరాళం



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 15): ఆలయ నిర్మాణానికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తామని కాంగ్రెస్ మండల నాయకులు సుంకిరెడ్డి ప్రేమ్ ప్రకాశ్ రెడ్డి దంపతులు పేర్కొన్నారు. కుల్కచర్ల మండల కేంద్రంలోని నిర్మిస్తున్న శివాలయ నిర్మాణానికి రూ. 51వేలు విరాళం ఆలయ నిర్మాణ కమిటీకి మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక చింతల కలిగి ఉండాలని పేర్కొన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు ప్రకాష్, రావిచందర్, కశయ్య, తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీ-2024 నియామకాల్లో పోస్టుల మంజూర్‌పై హర్షం




బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (అక్టోబరు 15): డీఎస్సీ-2024 నియామకాల్లో పోస్టులను ప్రభుత్వం మంజూర్ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యఛీర్శులు కొత్తగడి అంజిరెడ్డి, మహేంద్రబహదూర్, ఉపాధ్యక్షుడు బాకారం మల్లయ్య, బొంరాస్‌పేట్ మండల అధ్యక్షుడు ముద్దాయిపేట వెంకటేశ్, ప్రధాన కార్యదర్శి బాకారం చంద్రశేఖర్, దుద్యాల మండల అధ్యక్షుడు శంకరప్ప, ప్రధాన కార్యదర్శి తేజస్విని తెలిపారు. రేగడిమైలారం (యంపీహెచ్‌ఎస్) స్కూల్ అసిస్టెంట్, తెలుగు, ఇంగ్లీష్, మ్యాథ్స్, ఫిజికల్ సైన్స్, సోషల్ స్టడీస్, చిలుముల్‌మైలారం పాఠశాలకు తెలుగు, ఇంగ్లీష్, మ్యాథ్స్, బయో సైన్స్, సోషల్ స్టడీస్ పోస్టులు కొత్తగా మంజూర్ అయినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి, విద్యాశాఖ అధికారులు నర్సింహారెడ్డి, వెంకటేశం, జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, జిల్లా విద్యాశాఖ అధికారిణి రేణుకాదేవిలకు వారు ధన్యవాదాలు తెలిపారు.

## దామగుండం అటవీప్రాంతంలో వీఎల్ఎఫ్ స్టేషన్‌కు శంకుస్థాపన చేసిన

# కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్, సీఎం రేవంత్ రెడ్డి

★జిల్లాకు విచ్చేసిన కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్, సీఎం రేవంత్ రెడ్డిలకు స్వాగతం పలికిన కలెక్టర్ ప్రతీక్ జైన్,ఎస్పీ నారాయణ రెడ్డి



రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌కి స్వాగతం పలుకుతున్న కలెక్టర్ ప్రతీక్ జైన్.



సీఎం రేవంత్ రెడ్డికి స్వాగతం పలుకుతున్న కలెక్టర్ ప్రతీక్ జైన్.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(అక్టోబర్ 15):వికారాబాద్ జిల్లా పూడూరు మండలం దామగుండం అటవీప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న వీఎల్ఎఫ్(వెరీ లో ఫ్రీక్వెన్సీ) రాడార్ స్టేషన్‌కు మంగళవారం కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్,సీఎం రేవంత్ రెడ్డిలు భూమి పూజ నిర్వహించి,పైలాన్‌ను ఆవిష్కరించారు.అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడారు.అంతకముందు రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్,సీఎం రేవంత్ రెడ్డిలు వాతావరణం అనుకూలించకపోవడంతో హైదరాబాద్ నుంచి రోడ్డు మార్గంలో దామగుండం అటవీప్రాంతానికి చేరుకున్నారు.వికారాబాద్ జిల్లాకు విచ్చేసిన రాజ్ నాథ్ సింగ్,రేవంత్ రెడ్డిలకు వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,ఎస్పీ కె.నారాయణ రెడ్డి,అదనపు కలెక్టర్ లింగ్యానాయక్‌లు స్వాగతం పలికారు.ప్రాజెక్టు శంకుస్థాపన అనంతరం వారు హెలిక్యాప్టర్ ద్వారా హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం అయ్యారు.ఈ శంకుస్థాపన కార్యక్రమంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్,శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, రాష్ట్ర అటవీశాఖ మంత్రి కొండా సురేఖ,చేవెళ్ల,మహబూబ్‌నగర్ ఎంపిలు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, డికే అరుణ, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి,పరిగి,చేవెళ్ల,తాండూరు ఎమ్మెల్యేలు టి.రాంమ్మోహన్ రెడ్డి,కాలె యాదయ్య,బుయ్యని మనోహర్ రెడ్డి,నేవీ చీఫ్ అడ్మిరల్ ది నిష్ త్రిపాఠి,అదనపు కలెక్టర్ లింగ్యానాయక్,సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్,అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ ఉమా హారతి,డిఎఫ్ఓ జ్ఞానేశ్వర్,వికారాబాద్ ఆర్డీఓ వాసుచంద్ర,నేవీ ఉన్నతాధికారులు, జిల్లా ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# భూమి ఒకరిది పరిహారం మరొకరిది..!

- సిద్దాపూర్ ఇండస్ట్రియల్ పార్క్ కోసం చేసిన భూ సేకరణ అవకతవకలపై మరోసారి ఫిర్యాదు
- 80 మంది ఇతరులకు పరిహారం జరిగిన అక్రమాలపై విజిలెన్స్ కమిషన్‌కు ఆధారాలతో సహా ఎమ్మెల్యే వీర్లపల్లి పిర్యాదు



కొత్తూరు, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 15):కొత్తూరు మండలంలోని సిద్దాపూర్ గ్రామంలో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు కోసం చేసిన భూసేకరణలో జరిగిన అవకతవకలు, భూ ఆక్రమణలపై మంగళవారం తెలంగాణ విజిలెన్స్ కమిషనర్ యం.జి. గోపాల్ కు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఫిర్యాదు చేశారు. సిద్దాపూర్ గ్రామ శివారు సర్వేనెంబర్ 252లో 122 ఎకరాలు, సర్వే నెంబర్ 278 లో 66ఎకరాల29 గుంటలు, సర్వే నెంబర్ 361లో 14 ఎకరాల 05 గుంటల భూమిలో దాదాపు 230 ఎకరాల 10 గుంటల భూమిలో ఇండస్ట్రియల్ పార్కు అభివృద్ధి చేయడానికి గత ప్రభుత్వంలో నిర్ణయం తీసుకున్నారని, అయితే మొత్తం సేకరించిన భూమిలో దాదాపు 140 ఎకరాల భూమి అసైన్డ్‌భూమి, మిగతా భూమి ప్రభుత్వభూమి అని వివరించారు. భూమి సేకరణకు సంబంధించి 2021 జనవరి 8న పలు దినపత్రికల్లో ఫాం-సి నోటిఫికేషన్‌ను జారీ చేసి దాదాపు 250 మంది రైతుల నుండి 240 ఎకరాల 16 గుంటల భూమిని అప్పటి ప్రభుత్వం సేకరణ చేసినట్లు ప్రకటించి భూమి పరిహారం డబ్బులను వారి ఖాతాలకు జామచేయటం జరిగిందని కమీషనర్‌కు ఎమ్మెల్యే వివరించినట్లు తెలిపారు. అయితే సిద్ధాపూర్ గ్రామానికి చెందిన అసైన్డ్ పట్టాదారులు, ఖాస్తుదారు రైతులు భూసేకరణలో జరిగిన అక్రమణలు ఎమ్మెల్యే వీర్లపల్లి దృష్టికి తెస్తూ దాదాపు 80 మంది వ్యక్తులు భూ రికార్డులలో వారి పేరు నమోదు కాకున్నా పరిహారాన్ని పొందారని, మరికొంత మంది వ్యక్తులు రెవెన్యూ రికార్డులలో వారి పేరుపై నమోదైన భూవిస్తీర్ణం కన్నా అధిక భూపరిహారం పొందారని ఎమ్మెల్యేకు వివరించడంతో స్పందించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సిద్ధాపూర్ ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు కోసం చేసిన భూసేకరణలో జరిగిన అవకతవకలు, భూ ఆక్రమణలపై సమగ్ర దర్యాప్తు చేసి భూసేకరణలో అక్రమాలు, ఆక్రమణలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని విజిలెన్స్ కమిషనర్‌కు ఆధారంతో సహా లేఖను ఎమ్మెల్యే శంకర్ సమర్పించినట్లు తెలిపారు.

# సామాన్యుడిపై ఆర్టీసీ బాదుడు

- రద్దీ పెరిగిందంటే... చార్జీ పెంచేస్తున్నారు
- పల్లె వెలుగు బస్సులే.. ఎక్స్‌ప్రెస్ బస్సులట
- షాద్‌నగర్ ఆర్టీసీపై ప్రయాణీకుల ఆగ్రహం




షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (అక్టోబరు 15) : గ్రామీణ ప్రాంతాల పేద ప్రజలకు, రైతులకు అందరికీ అందుబాటులో ఉంటూ సేవే లక్ష్యంగా ముందుకు పోవాల్సిన ఆర్టీసీ తన లక్ష్యాన్ని మరిచి లాభాపేక్షతో పేదలపై భారం మోపుతుంది. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాలకు చుట్టపు చూపుగా వచ్చే ఆర్టీసీ బస్సులు పండగలు వచ్చాయంటే పల్లెల్లో కనిపించకుండా పోయాయి. దసరా పండగ నేపథ్యంలో సుదూర ప్రాంతాల నుండి సొంత గ్రామాలకు చేరుకునే ప్రజలను దృష్టిలో పెట్టుకొని సేవలందించాల్సిన ఆర్టీసీ ఇష్టారాజ్యంగా టికెట్టు ధరలను పెంచుతూ ప్రయాణీకులను ఇబ్బందులకు గురి చేస్తుంది. షాద్‌నగర్ పట్టణం నుండి హైదరాబాద్‌కు నిత్యం ఎక్స్‌ప్రెస్, ఆర్డినరీ బస్సులను ఆర్టీసీ యాజమాన్యం నడిపిస్తుంది. ఎక్స్‌ప్రెస్ బస్సు చార్జీలు 70 రూపాయలుగా నిర్ధారించి ప్రయాణీకుల నుండి వసూలు చేస్తున్నారు. అయితే దసరా పండగ నేపథ్యంలో అధికంగా రద్దీ ఉండడంతో షాద్‌నగర్ ఆర్టీసీ ప్రత్యేక బస్సులు అంటూ పల్లె వెలుగు బస్సులనే ఎక్స్‌ప్రెస్ బోర్డులు వేసి నడిపించడమే కాకుండా 70 రూపాయలకు అదనంగా మరో 30 రూపాయలు కలిపి మొత్తంగా వంద రూపాయలను వసూలు చేస్తుండడంతో ప్రయాణీకులు ఒక్కసారిగా ఆర్టీసీ సిబ్బందిపై మండిపడ్డారు. మంగళవారం షాద్‌నగర్ బస్ డిపోలో ఈ వ్యవహారంపై ప్రయాణీకులు సిబ్బందిని నిలదీశారు. సేవే లక్ష్యంగా పనిచేయాల్సిన ఆర్టీసీ యాజమాన్యం ఎందుకిలా చేస్తుందని వారు ప్రశ్నించారు. ఏకంగా 30 రూపాయలు అదనంగా వసూలు చేయడాన్ని వారు ఖండించారు.

# ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ సర్పంచ్ శ్రీనివాస్



యాలాల మేజర్ న్యూస్ (అక్టోబర్ 16): మండలంలోని హాజీపూర్ మాజీ సర్పంచ్ ఒంగోనిబాయి శ్రీనివాస్ కార్యకర్తలతో సహా బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సమక్షంలో పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు రానున్న పంచాయతీ మండల స్థాయి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు.

# గ్రూప్ -1 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి : రాధిక గుప్తా



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 15): తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహిస్తున్న గ్రూప్ -1 సర్వీసెస్ మెయిన్స్ రాత పరీక్షలకు విధులు నిర్వహిస్తున్న సంబంధిత అధికారులు అందరూ సమన్వయంతో పని చేసి, పరీక్షలు ప్రశాంతంగా సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు (లోకల్ బాడీస్)రాధికా గుప్తా అన్నారు. మంగళవారం మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో టిజిపిఎస్సి గ్రూప్ -1 రాత పరీక్ష పై ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశానికి డిఆర్ఓ హరిప్రియతో కలిసి అదనపు కలెక్టర్ రాధికా గుప్తా హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ... ఛీఫ్ సూపరింటెండెంట్లు, ఫ్లైయింగ్ స్వాడ్స్,రూట్ ఆఫీసర్లు, డిపార్ట్ మెంట్ ఆఫీసర్లు, డిస్ట్రిక్ట్ ఆఫీసర్లు వారి వారికి కేటాయించిన విధులను సమయపాలన పాటిస్తూ, ఏలాంటి లోపాలు లేకుండా జాగ్రత్తగా నిర్వహించాలని అన్నారు. ప్రతి ఒక అంశము నియమ నిబంధనల ప్రకారం చేయాలని, మీకు కేటాయించినంత వరకు మాత్రమే మీరు మీ విధులను నిర్వహించాలని అదనపు కలెక్టరు సూచించారు. ఛీఫ్ సూపరింటెడెంట్లు పరీక్షా కేంద్రాలను పరిశీలించి అవసరమైన మౌళిక వసతులను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అందరితో సమన్వయం చేసుకుంటూ గ్రూప్ -1 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలను సూచించారు. భద్రత పోలీసు శాఖ వారితో, నిరంతరాయ విద్యుత్తు, త్రాగునీరు సంబంధిత శాఖల అధికారులతో కో ఆర్డినేట్ చేసుకొని అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. డిపార్ట్ మెంట్ అధికారులు ఒకరోజు ముందుగానే మీకు కేటాయించిన పరీక్షా కేంద్రాలను పరిశీలించు కోవాలన్నారు. పరీక్షా సెంటర్లలో రూట్ మ్యాప్ లు, సైన్ బోర్డ్స్, సీటింగ్ అరేంజ్ మెంట్ వంటి వాటిని సరిగా ఉన్నాయా అని పరిశీలించాలి.




ఈ పరీక్షలకు విధులు నిర్వహిస్తున్న అధికారులందరి మోబైల్ ఫోన్లను పరీక్షా కేంద్రాలలోనికి అనుమతించడం జరగదని స్పష్టం చేసారు. సంబంధిత అధికారులు వారి నిర్ణీత సమయంలోగా పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలన్నారు. అధికారులకు అందించే డైరీ ప్రకారం టైమ్ టు టైమ్ సరైన విధంగా విధులు నిర్వహించాలని అన్నారు.